క్లుప్తంగా

20 రోజులుగా తాగునీటి బంద్


జాయింట్ విడిపోయిన పైప్‌లైన్

ధారూరు: ధారూరు గ్రామ పంచాయతీ పరిధి 6వ వార్డులో 20 రోజులుగా మిషన్ భగీరథ తాగునీటి సరఫరా లేక.. ఇబ్బంది పడుతున్నామని వార్డు ప్రజలు చెప్పారు. ఓల్డ్ సివిల్ ఆసుపత్రి పక్కనే ఉన్న మిషన్ భగీరథ ట్యాంకు వాల్వ్ వద్ద పైప్‌లైన్ జాయింట్ విడిపోయి నీరు వృథాగా పోతుండడంతో.. ట్యాంకు నుంచి నీటి సరఫరాను పూర్తిగా నిలిపివేశారని ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. సర్పంచ్ చంద్రమౌళి దృష్టికి తీసుకెళ్లినా పైప్‌లైన్ మరమ్మతు చేయించడం లేదని, ఇదే విషయమై మరోసారి సర్పంచ్‌ను ప్రశ్నించగా.. మెకానిక్ రానందున మరమ్మతు చేయించలేకపోయామని, రెండు రోజుల్లో నీటి సరఫరాను పునరుద్ధరించనున్నామని చెప్పినట్లు స్థానికులు వెల్లడించారు.

తైబజార్ వేలం

దోమ: వారంతపు సంత తైబజార్ వేలం పాటను సోమవారం పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామస్తుల సమక్షంలో నిర్వహించినట్లు దిర్సంపల్లి సర్పంచ్ శాంత తెలిపారు. ఈ వేలంలో గ్రామానికి చెందిన ఐదుగురు పాల్గొనగా ఎండీ అఖిల్ రూ.66 వేలకు సంతను దక్కించుకున్నారని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ శిరీష, ఎంపీటీసీ నవాజ్‌రెడ్డి, వార్డు సభ్యులు లక్ష్మి, మొగులయ్య, పావని, సల్మాన్, పెంటయ్య, రాములుగౌడ్, బుచ్చమ్మ, అమృతమ్మ, రాజీవ్‌రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

తల్లిబిడ్డ సంరక్షణే ప్రభుత్వ ధ్యేయం

గర్భిణులు పోషకాలు తీసుకోవాలి: వైద్యులు


గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లు అందజేస్తున్న వైద్యాధికారులు

కుల్కచర్ల: తల్లిబిడ్డ సంరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం పంపిణీ చేస్తున్న న్యూట్రిషన్ కిట్లను గర్భిణులు సద్వినియోగం చేసుకోవాలని కుల్కచర్ల మండల వైద్యాధికారి వాజుద్దీన్, వైద్యురాలు మాధురి సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అడవివెంకటాపూర్ గ్రామానికి చెందిన పలువురు గర్భిణులకు కేసీఆర్ పోషకాల కిట్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గర్భిణులు పోషకాలు తీసుకుంటే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో సీహెచ్ఓ చంద్రప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి


సీసీరోడ్డు పనులు ప్రారంభిస్తున్న నేతలు

కుల్కచర్ల: గ్రామీణ ప్రాంతాల అభ్యున్నతికి తెలంగాణ ప్రభుత్వం పాటుపడుతోందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శేరిరాంరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని అంగడిబజార్‌లో జీపీ నిధులు రూ.3 లక్షలతో సీసీరోడ్డు పనులు ప్రారంభించి మాట్లాడారు. పల్లెలు అభివృద్ధి చెందాలన్న సంకల్పంతో ప్రభుత్వం అత్యధిక నిధులు వెచ్చిస్తోందని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ సౌమ్యారెడ్డి, ఉప సర్పంచ్ పాండు రంగయ్యాచారి, వార్డు సభ్యుడు వెంకటేశ్, స్థానిక నాయకులు లక్ష్మయ్య, రాములు, గోపాల్, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

తహసీల్దార్ షాహిదా బేగం



అర్జీలు స్వీకరిస్తున్న తహసీల్దార్

దోమ: భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ షాహిదా బేగం చెప్పారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో పలువురు రైతుల నుంచి భూ సమస్యల ఫిర్యాదులు అందుకున్న అనంతరం తహసీల్దార్ మాట్లాడారు. గ్రామాల్లో భూ సమస్యలు ఉన్న రైతులు మండల కేంద్రంలో నిర్వహించే ప్రజావాణిలో అర్జీ పెట్టుకోవాలని సూచించారు. ప్రతి ఫిర్యాదును పరిశీలించి వాటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ విజయేందర్ తదితరులు పాల్గొన్నారు.


దౌల్తాబాద్: హాల్ టికెట్ నంబర్లు చూసుకుంటున్న విద్యార్థులు


మోమిన్‌పేట: ఏన్కతల ఉన్నత పాఠశాలలో విద్యార్థులను తనిఖీ చేస్తున్న ఇన్విజిలేటర్లు

తొలిరోజు పది పరీక్షలు ప్రశాంతం

- సమయపాలన పాటించిన విద్యార్థులు
- పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన అధికారులు
- బందోబస్తు నిర్వహించిన పోలీసులు

దౌల్తాబాద్: పదో తరగతి పరీక్షలు తొలిరోజు ప్రశాంతంగా జరిగాయి. మండలంలోని 8 ఉన్నత పాఠశాలలకు చెందిన పదో తరగతి విద్యార్థులకు మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత, సీపీఎస్ పాఠశాలలో కేంద్రం ఏర్పాటు చేశారు. మొదటి కేంద్రంలో 178 మందికి.. 178 మంది హాజరవగా.. రెండో కేంద్రంలో 260 మందికి గాను 256 మంది పరీక్ష రాయగా.. నలుగురు స్టూడెంట్స్ గైర్హాజరయ్యారు. మొత్తం మీద పరీక్షకు విద్యార్థులు సమయపాలన పాటించడం గమనార్హం.

కుల్కచర్లలో ఒకరు ఆబ్సెంట్

కుల్కచర్ల: కుల్కచర్ల, చౌడాపూర్ మండలాల పరిధిలో 4పరీక్ష కేంద్రాల్లో 849మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా.. అందులో ఒక్కరు గైర్హాజరయ్యారు. చౌడాపూర్ మండలంలో రెండు పరీక్ష కేంద్రాల్లో 317 మంది విద్యార్థుల్లో ఒక్కరు మినహా మిగతా అందరూ పరీక్ష రాశారు. ఎగ్జామ్ సెంటర్లను తహసీల్దార్ రమేష్ కుమార్, ఎంపీడీఓ నాగవేణి, ఎంఈఓ హబీబ్ అహ్మద్‌లు సందర్శించి ఉపాధ్యాయులకు తగిన సూచనలు చేశారు.

కొడంగల్‌లో ఆరుగురు గైర్హాజరు..

కొడంగల్: పట్టణంలో ఏర్పాటు చేసిన నాలుగు సెంటర్లలో.. 881 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా.. 875 మంది మాత్రమే పరీక్ష రాశారు. మిగతా ఆరుగురు గైర్హాజరయ్యారు. పరీక్ష కేంద్రాలను సీఐ శంకర్, ఎస్ఐ రవి, ఎమ్ఈఓ రాంరెడ్డిలు పరిశీలించారు.

యాలాలలో ఆరుగురు..

యాలాల: యాలాల బాలుర ఉన్నత, అగ్గనూరు, గౌతమి, ప్రతిభ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన టెన్త్ ఎగ్జామ్ సెంటర్లలో 739 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా.. 733 మందే పరీక్ష రాశారు. మిగతా ఆరుగురు గైర్హాజరయినట్లు ఎంఈఓ సుధాకర్‌రెడ్డి తెలిపారు.


కొడంగల్: పరీక్ష కేంద్రంలో విద్యార్థులు

ధారూరులో ఇద్దరు..

ధారూరు: ధారూరు బాలుర ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో 170 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా.. 168 మందే రాశారని, మిగతా ఇద్దరు గైర్హాజరయ్యారని ఎంఈఓ బాబుసింగ్ చెప్పారు. కేరెల్లి కేంద్రంలో 152 స్టూడెంట్స్‌కు 152 మంది పరీక్ష రాసినట్లు వెల్లడించారు. ఎగ్జామ్ సెంటర్ల వద్ద సీఐ అప్పయ్య ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు.

మోమిన్‌పేటలో ముగ్గురు..

మోమిన్‌పేట: మండలంలోని మోమిన్‌పేట బాలుర ఉన్నత పాఠశాలలో 125మంది, ఉర్దూ మీడియం పాఠశాలలో 99మంది, ఏన్కతల పాఠశాలలో 130.. మొత్తం 354 మంది విద్యార్థులకు గానూ.. 351 మంది మాత్రమే పరీక్ష రాశారు. మిగతా ముగ్గురు ఆబ్సెంట్ అయ్యారు.

పెద్దేముల్‌లో..

పెద్దేముల్: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో 217, బాలికల ఉన్నత పాఠశాలలో 188, మంబాపూర్ ఉన్నత పాఠశాలలో 205 మొత్తం 610 మంది విద్యార్థులు.. ఈ మూడు పరీక్ష కేంద్రాల్లో పరీక్ష రాయాల్సి ఉండగా.. 607 మంది మాత్రమే పరీక్ష రాశారు. మిగతా ముగ్గురు గైర్హాజరయ్యారని ఎంఈఓ వెంకటయ్య చెప్పారు.

పరిగిలో ఐదుగురు..

పరిగి: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఏడు పరీక్ష కేంద్రాల్లో 1,622 మంది పరీక్ష రాయాల్సి ఉండగా.. 1,617 మంది హాజరు కాగా.. ఐదుగురు గైర్హాజరయ్యారు.


పెద్దేముల్‌లో..

దోమలో ముగ్గురు..

దోమ: మండల కేంద్రం జిల్లా పరిషత్ బాలుర, బాలికల పాఠశాలతో పాటు దాదాపూర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన మూడు ఎగ్జామ్ సెంటర్లలో 497 మంది విద్యార్థులకు గాను 494 మంది మాత్రమే పరీక్ష రాశారని, మిగతా ముగ్గురు రాలేదని ఎంఈఓ హరిశ్చందర్ తెలిపారు.

మర్పల్లిలో నలుగురు..

మర్పల్లి: మండలంలోని మూడు పరీక్ష కేంద్రాల్లో 405 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా.. 398 మంది హాజరయ్యారని ఎంఈఓ విద్యాసాగర్ తెలిపారు. పట్లూర్ కేంద్రంలో 4, మర్పల్లి జిల్లా పరిషత్ ఉన్నత కేంద్రంలో 3 విద్యార్థులు గైర్హాజర్ అయినట్లు ఆయన తెలిపారు.

నూరుశాతం..

బొంరాస్‌పేట: పరీక్ష ఏ కేంద్రంలో 190, బిలో 236 కలిపి మొత్తం 426 మంది విద్యార్థులు పరీక్ష రాసినట్లు అధికారులు తెలిపారు.

బషీరాబాద్‌లో ఏడుగురు

బషీరాబాద్: బషీరాబాద్ మండలంలో జరిగిన పరీక్షల్లో 539 విద్యార్థులకు గాను 532 మంది హాజరయ్యారు. ఏడుగురు గైర్హాజరయ్యారని విద్యాధికారి సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఇదిలా ఉండగా తాండూరులో తెలుగు పేపర్ లీక్ అయిందన్న విషయం తెలియగానే విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు.


పరిగిలో..


దోమ: విద్యార్థులను తనిఖీ చేస్తున్న ఉపాధ్యాయులు


పెద్దేముల్: హాల్ టికెట్ నంబర్ చెక్ చేసుకుంటున్న విద్యార్థులు


ధారూరు: కేంద్రం బయట విద్యార్థుల నిరీక్షణ


కుల్కచర్ల: పరీక్ష కేంద్రం వద్ద అధికారులు


యాలాల: పరీక్ష అనంతరం బయటకు

నేడు సర్వసభ్య సమావేశం

దోమ: ఎంపీపీ అనసూయ అధ్యక్షతన మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ జయరాం సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే మహేశ్ రెడ్డి, జెడ్పీటీసీ నాగిరెడ్డి హాజరుకానున్నారని ప్రకటించారు. కావున ఎంపీటీసీలు, అధికారులు సకాలంలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

వైభవంగా బ్రహ్మోత్సవాలు

బొంరాస్‌పేట: మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి శివారు పార్వతీపరమేశ్వర స్వామి ఆలయ 24వ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈనెల 2 నుంచి 4వరకు మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో సోమవారం ఉదయం సుప్రభాతం, అభిషేకం, హోమం నిర్వహించారు. అనంతరం దేవతామూర్తుల కల్యాణోత్సవం కన్నుల పండువగా జరిగింది. సాయంత్రం పల్లకీసేవ, పెరుగు బసంతం నిర్వహించారు. 4న ఉదయం అభిషేకం, వీడ్కోలు సభ ఉంటుందని ఆలయ పూజారి, కమిటీ సభ్యులు తెలిపారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి

- దోమల నివారణకు తక్షణ చర్యలు
- ఎంపీపీ విజయ్‌కుమార్

దౌల్తాబాద్: పారిశుద్ధ్యంపై సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎంపీపీ విజయ్‌కుమార్ అన్నారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం వరి సాగు వలన గ్రామాల్లో దోమల బెడద ఎక్కువైందని, వాటి నివారణకు ఫాగింగ్ చేయించాలని సూచించారు. దోమకాటు వలన డెంగీ, మలేరియా వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, త్వరగా దోమల నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. వైద్యసిబ్బంది కూడా గ్రామాల్లో నిత్యం పర్యటిస్తూ.. విష జ్వరాల బారిన పడిన వారికి చికిత్స చేయాలని, అవసరమైన మందులు పంపిణీ చేయాలని చెప్పారు. ఫాగింగ్ మిషన్లు లేని పంచాయతీల్లో పంచాయతీ తీర్మానాలతో యంత్రాలు కొనుగోలు చేయించేలా ఆదేశాలు జారీ చేయాలని వెల్లడించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ తిరుమలస్వామి, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

'ఉపాధి'ని సద్వినియోగం చేసుకోండి

కుల్కచర్ల: ఉపాధిహామీ పనులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ మండల నాయకుడు దామోదర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధి రాంరెడ్డిపల్లి తదితర గ్రామాల్లో నూతన ఆర్థిక సంవత్సరాన్ని పురస్కరించుకొని ఉపాధి పనులు ప్రారంభించి మాట్లాడారు. అడిగిన ప్రతి ఒక్కరికీ ఉపాధిహామీలో ఉపాధి కల్పించడం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ కేశవులు పాల్గొన్నారు.

ఫైలేరియా పరీక్షలు తప్పనిసరి

బొంరాస్‌పేట: దోమకాటుకు గురికాకుండా జాగ్రత్త వహించాలని, ప్రతి విద్యార్థి ఫైలేరియా పరీక్ష తప్పనిసరిగా చేయించుకోవాలని కొడంగల్ సబ్ యూనిట్ అధికారి ఫకీరప్ప చెప్పారు. సోమవారం మదన్‌పల్లి పాఠశాల విద్యార్థులకు టీపీఎస్ ప్రోగ్రామ్ మెడికల్ అధికారి డాక్టర్ రతన్‌లాల్ ఆధ్వర్యంలో ఫైలేరియా, బోదవ్యాధి పరీక్ష చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ బోద వ్యాధిని అంచనా వేయడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు.

మద్యం మత్తులో వాహనాలు నడపొద్దు


అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

వ్యసనాలకు దూరంగా ఉండాలి: ఎస్ఐ

దౌల్తాబాద్: విద్యార్థులు, యువకులు వ్యసనాలకు బానిస కావొద్దని ఎస్ఐ రమేష్‌కుమార్ సూచించారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పలు సూచనలు చేశారు. మద్యం తాగి వాహనాలు నడపొద్దని, వాహన పత్రాలు దగ్గరే ఉంచుకోవాలని చెప్పారు. గ్రామాల్లో ఎవరైనా కొత్త వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రతి ఒక్కరు చట్టాల గురించి తెలుసుకోవాలని, విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించి, తల్లిదండ్రులకు పేరుప్రఖ్యాతులు తీసుకురావాలని కోరారు. ఎస్ఐ వెంట ఏఎస్ఐ ముత్యం రాజు, సిబ్బంది ఉన్నారు.

పల్లెల అభివృద్ధి పట్టని ప్రభుత్వం

- రోడ్ల దుస్థితి ఎరగని ప్రజాప్రతినిధులు, అధికారులు
- కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్‌కుమార్‌రెడ్డి

దోమ: గ్రామాల అభివృద్ధిలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్‌రెడ్డి ఆరోపించారు. గుంతల మయమైన బట్లచందారం గ్రామానికి వెళ్లే ప్రధాన రోడ్డు మరమ్మతు కోసం సోమవారం తన సొంత నిధులు రూ.లక్ష వెచ్చించి ట్రాక్టర్లతో మట్టిని పోయించి చదును చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల పరిస్థితి దయనీయంగా మారిందని, దీంతో ప్రయాణికులు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండిపడ్డారు. తెలంగాణ వస్తే నీళ్లు, నిధులు, నియామకాలతో నియోజకవర్గాలు ఎంతో అభివృద్ధి చెందుతాయని అనుకున్నప్పటికీ.. అవేవి నెరవేరడం లేదన్నారు. పల్లెలు, తండాలకు వెళ్లే రోడ్లు పూర్తి అధ్వానంగా మారినప్పటికీ స్థానిక ఎమ్మెల్యే, సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు. పరిగి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని గొప్పలు చెబుతున్న ఎమ్మెల్యేకు.. ఈ రోడ్ల దుస్థితి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. పాలకులు, సంబంధిత అధికారులు గ్రామీణ ప్రాంతాల రోడ్లకు మరమ్మతు లేదా కొత్తగా నిర్మించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వార్ల రాములు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశ్ పటేల్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు యాదయ్య, మండల అధ్యక్షుడు శేరి రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శులు మల్లేశం, తిరుమలేశ్, కృష్ణ, పార్టీ నేతలు అజయ్ కుమార్ రెడ్డి, నర్సింహులు, మహేశ్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.


గుంతల రోడ్డుపై మట్టి పోయించి చదును చేయిస్తున్న శరత్ కుమార్‌రెడ్డి

ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతాం

- అధికారంలోకి వస్తే రూ.500లకే సిలిండర్
- హాత్ సే హాత్ జోడో యాత్రలో కాంగ్రెస్ నేతలు

దౌల్తాబాద్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగడతామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్రావు అన్నారు. హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా సోమవారం ఎల్‌జీ తండాలో ఆ పార్టీ నేతలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టే కార్యక్రమాలను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని సీఎం కేసీఆర్ అమలు చేయలేదని ఆరోపించారు. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వరంగల్ డిక్లరేషన్‌ను అమలు చేస్తామని, రూ.500కే సిలిండర్ అందజేస్తామని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ వెంకట్‌రెడ్డి, దస్తప్ప, రాములు, వీరన్న, మహిపాల్, వెంకట్రాములు, కృష్ణ, మాధవరెడ్డి, మోహన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌ను సీఎం చేయడమే లక్ష్యం..

కొడంగల్: ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని ఆ పార్టీ నేతలు అన్నారు. అన్నారంలో నిర్వహించిన జోడో యాత్రలో భాగంగా నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు మహ్మద్ యూసుఫ్, మండల కమిటీ అధ్యక్షుడు నందారం ప్రశాంత్, తార్యానాయక్, ఆనంద్‌రెడ్డి, సాయిలు, కౌన్సిలర్ శంకర్ నాయక్, సోమశేఖర్, ఆసిఫ్‌ఖాన్, నయీమ్, దాము తదితరులు పాల్గొన్నారు.


దౌల్తాబాద్: ఇంటింటి ప్రచారంలో ప్రజలతో మాట్లాడుతున్న నాయకులు


కొడంగల్: అన్నారంలో.. ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కరుణించు మాత

అమ్మభవానీకి లక్ష బిల్వార్చన


బిల్వార్చన చేస్తున్న భక్తులు

బషీరాబాద్: దామర్‌చెడ్ భవానీ మాత ఉత్సవాలు మూడు రోజులుగా ఘనంగా జరుగుతున్నాయి. సోమవారం ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు, 108 మంది దంపతులు లక్ష బిల్వార్చన చేశారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. సిద్దిపేట జిల్లా నుంచి విచ్చేసిన జగదీశ్వరానంద గిరి స్వామి, తసిద్దేశ్వరనందగిరి స్వామి, నిర్మలానందగిరి స్వామి అమ్మవారిని దర్శించుకున్నారు.

తాండూరును వదిలే ప్రసక్తేలేదు

- కార్యకర్తలకు అందుబాటులో ఉంటా
- ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి

తాండూరు రూరల్: తాండూరు ప్రజల ఆశీస్సులతో ఇంతటి వాడినయ్యానని, తాండూరును వదిలి పెట్టే ప్రసక్తేలేదని ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం గోనూర్‌లో అనారోగ్యంతో బాధపడుతున్న బీఆర్ఎస్ పార్టీ నాయకుడు హరినాథ్ రెడ్డిని ఆయన పరామర్శించారు. అనంతరం నారాయణపూర్‌లో మార్కెట్ కమిటీ డైరెక్టర్ హమీద్‌మియా తల్లి అబ్దుల్ బీ మృతి చెందగా.. వారి కుటుంబాన్ని పరామర్శించి మాట్లాడారు. తనను నమ్ముకున్న కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉంటానని చెప్పారు. ఇక్కడి ప్రజల ఆశీస్సులతో ఇంతటి వాడినయ్యానని.. వచ్చే నెల నుంచి స్థానికంగా అందరికీ అందుబాటులో ఉంటానని చెప్పారు. ఎమ్మెల్సీ వెంట పీఏసీఎస్ చైర్మన్ రవిగౌడ్, నాయకులు వడ్డె శ్రీను, ఉప్పరి నర్సింహులు, శ్రీశైలం, రాజు, శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, బిచ్చన్న, హమీద్ మియా ఉన్నారు.


హరినాథ్‌రెడ్డిని పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి